శ్రీ

నందిరాజు లక్ష్మీనారాయణ దీక్షిత శతకము

13139

శ్రీ

నందిరాజు లక్ష్మీనారాయణ

దీక్షిత శతకము.

వఝ్ఝః సూర్యనారాయణ

విరచితము

ప్రథమ ముద్రణము 500.

శ్రీ అత్రి-వాణీ ప్రెస్, బాపట్ల.

1938.

కాపీ రైటు]

[వెల 0—2—0

శ్రీ నందిరాజు లక్ష్మీనారాయణ

దీక్షిత శతకము.

—(౦)—

శ్రీమహితాచార ♦ శిష్టభూయిష్ఠ పవి
త్రార్యావర్త ♦ దేశమందుఁ
గలికాలవశమునఁ ♦ గులధర్మములడంగి
వర్ణసంకరము గా ♦ వచ్చినంత
విశ్వహితార్థమై ♦ యీశ్వరాంశమ్మున
నాదిశంకరుఁడవై ♦ యవతరించి
తగువాదములదుర్మ ♦ తంబులు ఖండించి,
సన్మతస్థాపన ♦ సలిపి యేగి

యప్పటప్పటికరుదెంచి ♦ యరయవలసి
హరిహరాంశనుమరలి యీ ♦ యవనికవత
రించియద్వైతమతము భా ♦ గించినావు
రమ్యగుణధుర్య లక్ష్మీనా ♦ రాయణార్య॥

సీ॥ జగమున బ్రహ్మావం • శవిభూషణంబయి
ధర్మనయాభయ • దానమాన
స్థైర్యశౌర్యాతిగాం • భీర్యవినయోగాది
పురుషలక్షణములఁ • బావలిశౌచ
దానదయాసత్య • దీనరక్షణశీల
ముఖ్యసద్గుణగణం • బులఁ బెనర్చి
యున్నతిగన్న ని • యోగివంశమునంది
నందిరాజాన్వయా • బ్ధీందుఁడనఁగ

ఘంటయామాత్యమణినోము • పంటయనఁగఁ
జిన్నమాంబాసతీ లస • చ్ఛ్రితగర్భ
శుక్తిముక్తాఫలంబన • శోభిలితివి ॥రమ్య॥ 2

సీ॥ దీర్ఘదేహునకు నం • దీయుఁబెకుండెడి
శాఖను గుజ్జుచే • సాఁచినట్లు
బలియున కనుమాన • పడిచెడిభరమెత్తి
బలహీనుఁడుత్సాహ • పడినయట్లు
ఈఁతగానికి సంశ • యింపక నీఁదఁ
లేని యాతఁడుదాఁటఁ • బూనినట్లు
దృఢపామునకును బు • ద్ధిచలింపఁజేసెడు
గిరిఁబ్రాఁకఁగుంటియుం • కించినట్లు

సుకవులకు సంతుపడని నీ • శుభచరిత్ర
వ్రాయఁబూనితి శతకాన • వాంఛఁజేసి
మెట్లునెఱవేర్చుకొందువో • యేనెఱుంగ ॥రమ్య॥ 3

సీ॥ వ్రాసెనున్నగ గాది ♦ రాజుకోటీశ్వర
శ్రౌత్రి కబ్బమొకండు ♦ సంస్కృతమున
గద్యమాపుగఁ జేసె ♦ గ్రంథమొక్కటి కను
పర్తి మార్కండేయ ♦ పండితుండు
దండిమార్గమునఁ గో ♦ కొండ వేంకటరత్న
కవివర్యుఁ డొనరించెఁ ♦ గావ్యమొకటి
యబ్బరాజకుల ప ♦ యోబ్ధిచంద్రుఁడు కృతి
రచియించె హనుమంత ♦ రాయసుకవి

వీర లమలప్రబంధ జ ♦ హ్వాకలఁ గొంత
నీ చరిత్రామృతము చవి ♦ చూచిరేను
నీనశతకనాసాఘ్రాణ ♦ మానపడితి ॥రమ్య॥ 4

సీ॥ నా మనంబది చిన్న ♦ నాఁటనుండియు భవ
చ్చారిత్రవ్రాయఁగ ♦ సాహసించు
వ్రాయఁగల్గుదునో తే ♦ దో యిట్టిదేనన్న
యనుమాన దేవత ♦ యడ్డగించు
నీనీతిగ వచన ♦ చింతతాంబెట్టు
నిప స్ఫుండను ♦ న్నిధియొనర్చి
తిర్మల కోటీశ్వర ♦ దీక్షితుఁ డనుమాన
దేవతయడ్డంకి ♦ దివ్యబోధ

నామహామహుఁడే కలఁ ♦ డన్నిటికిని
సంశయములూని రచియింపు ♦ శతకమనుచు
దానఁ జేసి యీపని కేను ♦ బూనినాఁడ ॥రమ్య॥ 5

సీ॥ కృష్ణామహాతరం ♦ గిణి సాగరునితోడఁ
గలియ నెయ్యది కేళి ♦ కాగృహంబు
సరస యౌవనదశా ♦ పురుషాయితక్రియా
భోగంబులకు నేది ♦ పూలపాన్పు
ఊర్విపై నేయది ♦ పర్వకాలస్నాన
పుణ్యంబులకు నెల్లఁ ♦ బుట్టినిల్లు
పరమభాగవతాది ♦ బహుపురాణంబులు
వినిచి స్వర్గముచూఱ ♦ విడుచు నెద్ది

యట్టి హంసలదీవిమ ♦ హాస్థలంబు
పొంత వెలుగొందు రేపల్లె ♦ పురమతల్లి
కాఁపురంబటె నీ పుణ్య ♦ కాయమునకు ॥రమ్య॥ 6

సీ॥ రేపల్లెనగరికి ♦ రెండుక్రోసులమాత్ర
దూరమై యొప్పారు ♦ ధూళిపూడి
పురవరంబుననుగాఁ ♦ బురముండియును సగో
త్రుండనై శాఖాయు ♦ తుండనయ్యు
నీకుశిష్యుండన ♦ నెగడి వినయధురం
ధర రామయామాత్య ♦ వరతనూజ
వర్ణ్యవంశక్షీర ♦ వార్ధిచంద్రా! సూర్య
నారాయణా! యంచు ♦ నన్ను బిలిచి

పనివనుపఁ జేయునట్టియా ♦ భాగ్యమునకు
నోఁచనైతిఁగదాయని ♦ వాచవులకు
ముదములని వ్రాఁక యనుకొని ♦ మురియుచుందు ॥రమ్య॥

శ్రీ నందిరాజు లక్ష్మీనారాయణ దీక్షితశతకము.

సీ॥ నీప్రియశిష్యుండ ♦ నేనయి కరుణ నీ
పూలి వాఙ్మాధుర్య ♦ మొప్పనొసఁగు
పనసపండ్లను నోటఁ ♦ బట్టి కఱచుచు శు
శ్రూషసేయుచు భక్తి ♦ తోషణములు
గదురంగ నీపాద ♦ కమలంబులర్చించి
వినుతించుటది సంభ ♦ వింపకున్న
నీమహిబ్రహ్మతే ♦ జోమయంబై యొద
విన దివ్యమంగళ ♦ విగ్రహంబు

కనుల్గనెనను నేఁజూడఁ ♦ గాంచిఫలము
గాంతుననుకొన్న నీవునా ♦ కన్నుదెఱచు
నప్పటికివేగపడిపోయి ♦ తమరపురికి ॥గమ్య॥ 8

సీ॥ పుడమిపైనీకింక ♦ దడవుసేయఁగరాదు
నాశ్రమంబుల రయ ♦ మారనడిపి
యింద్రాదిదిక్పాల ♦ బృందారకనవధ్య
లంది గమ్యస్థాన ♦ మందుఁ జేరి
బ్రహ్మతేజంబురాఁ ♦ బనిచిద్వైతాద్వైత
మాది నియోగి మ ♦ ర్యాదలెల్ల
నెలకొల్పివచ్చితి ♦ నియతంబుతో వాని
రక్షింతు నేనని ♦ దీక్షఁబూని

ధరణిపైఁ బుట్టు మిరుమేను ♦ దాల్చియనిన
నామహాతేజ మేది నా ♦ కర్హపదము
యానతిమ్మని నిన్నుదా ♦ నడిగినదఁట ॥రమ్య॥ 9

శ్రీ నందిరాజు లక్ష్మీనారాయణ దీక్షితశతకము.

సీ॥ కామరాజకులాబ్ధి ♦ సోముండు కాశ్యప
గోత్రుఁ డాపస్తంబ ♦ సూత్రకలితుఁ
డార్యుఁ డాసేతుహి ♦ మాచలయాత్రలు
కాల్నడ సేవింపఁ ♦ గన్న సుకృతి
షట్సహస్రనియోగి ♦ శాఖాజనితుఁడు స
త్యవ్రతాన్వితుఁడు స్వ ♦ ధర్మరతుఁడు
బహుపురాణజ్ఞుండు ♦ పలువురఁ జదివించి
పద్ధతికి సహాయ ♦ పడినమేటి

సూర్యనారాయణశ్రోత్రి ♦ సుసతి ధర్మ
పత్నిగా రామలక్ష్మమాం ♦ బనుగ్రహించె
నచటఁ బుట్టుము పొమ్మని ♦ యనిచితివఁట ॥రమ్య॥ 10

సీ॥ ఆబ్రహ్మతేజ మీ ♦ వానతిచ్చినభంగి
నాపుణ్యమూర్తుల ♦ కాత్మజులుగ
క్షోణిపై జన్మించి ♦ కోటీశ్వరాభిధా
నమున మార్కండేయ ♦ నామమునను
వెలసెఁగాకుండిన ♦ వీరు శ్రోత్రస్మార్త
కర్మాభియోగంబు ♦ గాంతురె మఱి
వేదశాస్త్రక్రియ ♦ వేదిత్వమును సర్వ
ధర్మశాస్త్రార్థత ♦ త్వజ్ఞతయును

ఆవిశాసత్య మారూప ♦ మావిలాస
మామహాతేజ మాశీల ♦ మా నియమము
లొక్కచోఁ బేరిమోడఁగూడి ♦ యొప్పఁగలవె ॥రమ్య॥ 11

సీ॥ దేవరపంపిన ♦ దివ్యతేజులుగాక
యింపుతో గురుపీఠ ♦ మెక్కఁగలరె
యెక్కిస్వీయులకు నీ ♦ యీభవ్యతత్వంబు
బోధింతుమని దీక్షఁ ♦ బూనఁగలరె
పూని పూనికతోడ ♦ భూప్రచారములచే
నోదవుతను క్లేశ ♦ మోర్వఁగలరె
యోర్చిపల్వురనోడఁ ♦ గూర్చిపద్ధతికార్య
మింతపట్టుగనిర్వ ♦ హించఁగలరె

ధీవిశాల కోటీశ్వర ♦ దీక్షితార్య
సార్వభౌమ-మార్కండేయ ♦ శర్మ లామ
హాత్ము లిదివ్రాయఁ బ్రేరకు ♦ లైరి నాకు ॥రమ్య॥ 12

సీ॥ పాతాళపద సుధా ♦ పంకనిర్మిత మణి
గోపురంబున నల ♦ గోపురంబు
నవనిధిశ్రీకిరీ ♦ ధవళాబ్జనయనల
కాఁపురంబున నల ♦ కాపురంబు
రంభోరుశృంగార ♦ రమణీమణివిహార
కూబరంబున నల ♦ కూబరంబు
చతురాస్యముఖ విని ♦ ర్గతవాక్యరత్నాళి
దాపురంబున శౌర ♦ దాపురంబు

రాజమాణిక్య మాణిక్య ♦ రావువంశ
రత్నజంగన్నరాయసు ♦ రక్షితంబు
భూవవినుతంబు రేపలీ ♦ పురవరంబు ॥రమ్య॥ 13

సీ॥ అర్ధిమరుచ్ఛాఖి ♦ యాశ్వలశాఖకుఁ
గీర్వల్లరులఁబ్రా ♦ కించినావు
మహితభరద్వాజ ♦ మానిగోత్రంబు ప
విత్రోన్నతంబుగా ♦ వించినావు
ఘననియోగి సువర్ణ ♦ మునకు మాలిన్యంబు
దీర్చి మేలిమివన్నె ♦ దెచ్చినావు
స్వజనమ్ము పరధర్మ ♦ సంకటంబున నున్న
చో స్వధర్మపథంబు ♦ జూపినావు

నీమహద్గుణముల నెన్న ♦ నేర్చునెవఁడు
సరవి లెక్కింప శేషుండుఁ ♦ జాలఁడనిన
నోలి నన్నియుఁబలుక న ♦ న్యులకు వశమె ॥రమ్య॥ 14

సీ॥ కృష్ణకుఁబడమటి ♦ కెలన సంద్రమునకు
నుత్తరదిక్కున ♦ నొప్పుచున్న
రేపల్లెనామపు ♦ రీవరమున నివా
సము బ్రహ్మవంశవృ ♦ క్షంబునందు
షట్సహస్రనియోగి ♦ శాఖభారద్వాజ
గోత్ర మాపస్తంబ ♦ సూత్రమింక
నద్వైతమతము దై ♦ వాద్వైతమతకర్త్రి
కంబుదీక్షితనామ ♦ కంబు మఱియు

నందిరాజాన్వయంబు ఘం ♦ టయమనీషి
చిన్నమాంబల గర్భవి ♦ శిష్టజన్మ
మెవ్వనికిఁగల్గెనాయన ♦ వీవకావె ॥రమ్య॥ 15

సీ॥ మహి నాల్గువేల తొ ♦ మ్మనూట యిరువది
కలియుగాబ్దంబుల ♦ కాలమునను
శాలివాహనశక ♦ సంవత్సరంబులు
పదియేడునూర్ల న ♦ ల్వదియొకంట
నడుచుచున్న ప్రమాది ♦ నామ సంవత్సర
మందుఁ బుణ్యోత్తరా ♦ యణమునందు
జ్యేష్ఠమాసంబున ♦ సితపక్షమున నవ
మిని సౌమ్యవాసర ♦ మున దినంబు

నాఁడున ద్వితీయయామంబు ♦ నందుఁ గటక
లగ్నమునఁ జంద్రహోరను ♦ లలితవేద
మూర్తి నుదయించితివి ఘన ♦ కీర్తి వెలయ ॥రమ్య॥ 16

సీ॥ నందిరాజకులాబ్ధి ♦ నవకళానిధివయి
దినమునకొక దివ్య ♦ తేజ మెసఁగ
నభివృద్ధినొందుచు ♦ నయిదేండ్ల ప్రాయాన
సురకోటికెక్కిన ♦ శుభదినమున
నక్షరాభ్యాసక్రి ♦ యారంభివై నాఁడె
యెదుబళ్ళను వ్రాసి ♦ యప్పగించి
గుణితంబు గణితంబు ♦ గురుఁడు చెప్పినవెల్ల
నప్పటికప్పుడే ♦ యొప్పఁజెప్పి

తోడిబాలుర వెనుకకుఁ ♦ ద్రోసిపుచ్చి
యప్పటికిఁ దగుచదువుల ♦ నారితేరి
గురుల కధికప్రమోదంబు ♦ గూర్చితివఁట ॥రమ్య॥ 17

సీ॥ శాస్త్రోక్తమగు వయ ♦ స్సమయ మియ్యది యని
తండ్రి మేలగుముహూ ♦ ర్తంబు గాంచి
యుత్తరాయణమున ♦ నుపనయనంబు స
ద్విజసమ్మతిగ యథా ♦ విధి నొనర్ప
బ్రహ్మోపదేశంబుఁ ♦ బడయుటాదిగ యుక్త
కాలంబు దప్పక ♦ క్రమముతోడ
వటుధర్మముల నను ♦ వర్తించి నియతముల్
దీర్చెదనని గురు ♦ దీక్షఁ బూని

యసురవరగర్వ మడగింప ♦ నాత్మ నెంచి
యిమ్మనుచు వేడఁబోని యు ♦ పేంద్రుఁడనఁగ
నాచరించితి బ్రహ్మచ ♦ ర్యవ్రతంబు ॥రమ్య॥ 18

సీ॥ వ్యయవత్సరమున శ్రా ♦ వణశుద్ధపూర్ణిమా
తిథినాఁ డుపాకర్మ ♦ దీరిచి మఱు
నాఁడు రామడుగు క ♦ నకయదీక్షితునొద్ద
జదువుము వేదంబు ♦ చనుమటంచు
జనకుండు ఘంటయు ♦ సచివాగ్రిణి వచింపఁ
దండ్రియానతిఁ ద్రోయఁ ♦ బగదటంచు
నరిగి యాతనివేద ♦ మడిగిన వేదంబు
నీకేల పరవిద్య ♦ నేర్చికొమ్ము

పొమ్మనుచు నాతఁడాడినఁ ♦ బోయిగురున
కదినివేదించి యిటుకుత్సి ♦ తాత్మ లెందు
సమతఁ గోరువ లేరని ♦ చాటినావు ॥రమ్య॥ 19

సీ॥ అంత ఘంటయమంత్రి ♦ యన్యదేశములు ని
న్ననిచిపుచ్చఁగ బాలుఁ ♦ డనితలంచి
స్వగ్రామమైన రే ♦ పల్లెపట్టణమందుఁ
బ్రస్తుతంబునఁ గావ్య ♦ పరిచయమున
సంస్కృతాంధ్రంబుల ♦ సాహిత్యము ఘటిల్లు
నంతకుఁ జదివింప ♦ నగునటంచు
వ్యాకరణమును ది ♦ వాకరణను రామ
యోగిశాస్త్రియె చెప్ప ♦ నోపుననుచుఁ

దాను నివియెల్లఁ జెప్పంగ ♦ దక్షుఁడయ్యు
వ్యావహారికములనిది ♦ వలనుపడమి
ననిచె నాతనికడకీవు ♦ నరిగినావు ॥రమ్య॥ 20

సీ॥ అరుణోదయంబగు ♦ నంతకే మేల్కాంచి
తాత్కాలితములఁగృ ♦ త్యములఁదీర్చి
స్నానసంధ్యాద్యను ♦ ష్ఠానక్రియా నియ
మంబులెల్లవిధిక్ర ♦ మముగనెఱపి
కౌపీనమును గూడ ♦ కట్టు నొప్పారంగఁ
గృష్ణాజినమ్ముపై ♦ వ్రేలవైచి
ముఖపద్మమున నూర్ధ్వ ♦ పుండ్రత్రిపుండ్రముల్
చెలువారఁబొత్తముల్ ♦ చేతబూని

యనుదినముఁ బాఠశాలకు ♦ నరుగుదెంచి
కాళిదాసత్రయం బాది ♦ కావ్యములను
గౌరవతోఁ జదువుదువఁట ♦ గురునితోడ ॥రమ్య॥ 21

సీ॥ బ్రహ్మతేజ స్వరూప ♦ సంబిద్ధి గాకున్న
ముఖపద్మమున కింత ♦ మురువుగలదె
హరిహరనాథుఁ డీ ♦ యనఘుండు గాకున్న
నుభయచిహ్నము లిట్లు ♦ లొప్పునవియె
శ్రీరామచంద్రుఁ డీ ♦ కొలువుండు గాకున్నఁ
గాంతలదేన విను ♦ ఖత్వము న్నె
శాంద పురుషావ ♦ తారంబు గాకున్న
వాగ్గరిమం బిట్లు ♦ నెఱిగలదె

అనుచు వివిధంబులుగఁ గొని ♦ యాడుదురఁట
సంతతము నీను ముఖవిలా ♦ సంబుఁ జూచి
యట్టి దివ్యావతార మే ♦ నెటు వచింప ॥రమ్య॥ 22

సీ॥ కేవల్లప్రజలు నీ ♦ రూపరేఖావిలా
సంబులు వీక్షించి ♦ సంస్తుతింప
రేపుమాపును గాల ♦ కృత్యముల్ నెఱవేర్చి
బడికేఁగి నిత్యంబుఁ ♦ బాఠములను
బుద్ధికౌశలమునఁ ♦ బూర్వపాఠకు లెక్క
రాకుండఁ జదువుట ♦ రామయోగి
భాగినేయుఁడు విశ్వ ♦ పతి పాపమతి దానుఁ
బూర్వవాదికిఁ ♦ బోట నోర్వలేక

లోఁదపించుచు నను విద్య ♦ లో నితండు
మాంద్యుఁడనిపించె నీయవ ♦ మాన మెట్లు
లీఁగుదు నటంచు బుద్ధినా ♦ పించుచుండె ॥రమ్య॥ 23

సీ॥ మనమీతనిని నిద్ర ♦ మాని చదివి,యువ
మానించఁ గలమన్న ♦ మాట సున్న
బడినుండి యీతండు ♦ పాయునట్లుగఁ జేయు
టొప్పగు మనకు నీ ♦ యుక్తికన్నఁ
బరిభవం బీఁగు ను ♦ పాయంబు వేఱొండు
తోఁచదు దానికే ♦ త్రోవగలదు
శాఖావిషయమైన ♦ చర్చకుదిగి తార
తమ్యంబులెత్తి వా ♦ దంబొనర్చి

బూటకము లేవొ మామకు ♦ నాటఁజెప్పి
వెడలఁగొట్టించుటయె ♦ తప్పవేఱుత్రోవ
లేదనుచు జొచ్చెనీతోడి ♦ వాదమునకు ॥రమ్య॥ 24

సీ॥ మున్మున్ను మముఁగాంచి ♦ మ్రొక్కవేమిటి కది
ధిక్కారమో లేక ♦ దీక్షయొక్క
మమ్మందఱను నవ ♦ మానించుటకుఁగాక
కృష్ణాజినంబు నీ ♦ కేల యిచటఁ
జదరలఁ గూర్చుండి ♦ చదివెదు మన గురు
శిష్యులందఱకన్న ♦ శిష్టుఁడవొకొ
బ్రాహ్మణుఁడేని నీ ♦ బడి నానికూర్చుండఁ
జోటీయ వీవంత ♦ శ్రోత్రియుఁడవె

యనుచు నీపుట్టువెఱుఁగక ♦ యాగ్రహమున
విశ్వపత్యసురుం డవి ♦ వేకియగుచుఁ
బ్రిల్లదంబులు నినుగూర్చి ♦ పలుకఁ దొడఁగె॥రమ్య॥25

సీ॥ జంగనరాయ భూ ♦ జాని పండిత కవి
మండితంబగు సభా ♦ మండపమున
కొళనాఁడు రామయో ♦ గికి మాఱుగాఁ బురో
హితధర్మమున విశ్వ ♦ పతి చనంగ
బరిచయుండగుట నా ♦ ధరణీశుఁ బొడగాన
నేగితివీవు ధా ♦ త్రీశ్వరుండు
నీవిషయంబున ♦ దేవ భావ్యుఁడుగాన
బాలుండనక లేచి ♦ భక్తిమీఱ

గీ॥ నభిముఖంబుగవచ్చి సా ♦ ష్టాంగదండ
మాచరించి యితండు ప్ర ♦ త్యక్షదైవ
మనుచు నినుదెచ్చి తగుపీఠ ♦ మందు నిలిపె ॥రమ్య॥ 26

సీ॥ రాజసన్మాన ♦ విభ్రాజి వౌటకు విశ్వ
పతిలోనఁ గలవర ♦ పడుచు మదిని
నెడఁద తాపంబునఁ ♦ బడియున్నయాతని
నొడలుగాల్చిన యట్టు ♦ లున్నదిపుడు
చదువున నను మించి ♦ చనె నితండని వగఁ
బొందుచుండంగ నీ ♦ భూవరుండు
నేఁజూచుచుండ వీ ♦ నికి గౌరవంబిచ్చె
వైరియున్నతి కెట్టు ♦ లోరువఁదగు

గీ॥ నని పరాభవఘోరదా ♦ వాగ్నిదగ్ధ
మానసారణ్యుఁడై రాజ ♦ మౌళితోడ
నాతఁడిట్లని నిన్నుగ్గు ♦ లాడఁదొడఁగె ॥రమ్య॥ 27

సీ॥ ఎదురేగి సాష్టాంగ ♦ మిడి యాతనిం దెచ్చి
యున్నతాసనముస ♦ నునుచుటరయ
మము జోటులను నవ ♦ మానించు టగుఁగాని
యెబ్బంగిఁజూచిన ♦ హితముగాదు
మాముందు వీరు న ♦ మస్కారయోగ్యులే
యరయక మీరు సా ♦ ష్టాంగమిడినఁ
గాదన కితఁ డహం ♦ కారభావంబుతోఁ
జేకొనెఁ దనకది ♦ సిగ్గువిడిచి

గీ॥ యనుచు ధర్మజు రాజసూ ♦ యాధ్వరసభ
యందు కృష్ణుని శిశుపాలుఁ ♦ డట్లు రాజ
భవనమునఁ దెగి నిను విశ్వ ♦ పతియుదూఱె ॥రమ్య॥ 28

సీ॥ రాజులువీరేము ♦ బ్రాహ్మణులముగాన
వందనీయులము మే ♦ మందఱకును
క్షత్రియులకు మొక్కఁ ♦ జనదు వీరలు
నందిరాజువా రిఁక గురు ♦ రాజుతార
ఇట్లనియోగుల ♦ కింటిపేరులు పేరు
లెల్లచోటులయందుఁ ♦ జెల్లుచుండు
గావున బ్రాహ్మణుల్ ♦ గారు నియోగులు
రాజులౌటను నిద ♦ ర్శనములివియ

గీ॥ అని నృపాలునితోఁ ♦ నిట్టు లాడనతఁడు
విశ్వపతిమాట కేమిచె ♦ ప్పెదవొ చెప్పు
మనినఁ జెప్పితి రాజశ ♦ బ్దార్థమిట్లు ॥రమ్య॥ 29

సీ॥ రాజశబ్దమున క ♦ ర్థములెన్నియో కల
వవియట్లుండ బ్రా ♦ హ్మణులలోన
నాది దుర్దాన దు ♦ రన్న ప్రియులుగాక
రాజమంత్రిత్వ వి ♦ రాజితులయి
నట్టి నియోగుల ♦ యభిధానముల తుద
శ్రేష్ఠవాచకముగఁ ♦ జేర్పబడియె
గాని రాజను మాట ♦ క్షత్రియులగుటచేఁ
గలిగినదని చెప్పఁ ♦ గాదుమతియు

గీ॥ వారిలోఁ బెద్దపేరొందు ♦ వారి పేర
నింటిపేరులు నేర్పడె ♦ నింతనిజము
తెలియుఁడని తెల్పితివి తేట ♦ తెల్లమిగను ॥రమ్య॥ 30

సీ॥ తేటతెల్లమిగ నీ ♦ తెల్పినయర్థంబు
విని విశ్వపతిసేసె ♦ వెఱ్ఱిప్రశ్న
రాజను నామ మే ♦ ర్పడె నియోగుల కది
శ్రేష్ఠవాచకమయి ♦ చెల్లునంటి
రాజశబ్దంబు జే ♦ రని నియోగులుకూడ
శ్రేష్ఠులెవ్విధి నైరి ♦ చెప్పుమనుచు
రాజనామము లేక ♦ రాజులెట్లయి రట్లె
శ్రేష్ఠులైరనిన ని ♦ ర్విణ్ణుఁడయ్యె

గీ॥ నొరులయున్నతి కోర్వమి ♦ యొకటిదక్క
సవ్య మపసవ్య మెఱుఁగని ♦ ఛాందసులకు
యుక్తియుక్తంబు లెందుండి ♦ యొదవఁగలవు ॥రమ్య॥

సీ॥ బ్రాహ్మణు లితరేత ♦ ర ప్రణామక్రియా
సంభావితులు పర ♦ స్పరముగురువు
లని నీవు ప్రభునితో ♦ ననుచుండ విమతుండు
కన్నులు గెంపార ♦ నిన్నుఁ జూచి
మేము బ్రాహ్మణులము ♦ మీరు బ్రాహ్మణులరు
మేము గురువులము ♦ మీరు గురులు
మాకు సమస్కృతి ♦ మీకునమస్కృతి
చెల్లునే నిన్న ని ♦ ర్జింతుననుచు

గీ॥ వాసుదేవునిఁ బౌండ్రక ♦ వాసుదేవుఁ
డెదిరినట్లుగ నీదులా ♦ వెఱిఁగియెఱిఁగి
యెదిరె నిను విశ్వపతియు మీఁ ♦ దెఱుఁగలేక ॥రమ్య॥

సీ॥ భాగవతంబది విశ్వ ♦ పతి గనండో వినండో
నారదముని ధర్మ ♦ నందనునకుఁ
దెలిపిన రాజనీ ♦ తి విశేషములఁ బాప
రహితులుఁ దన కను ♦ రక్తులైన
విప్రులు మంత్రులై ♦ వెలయుటవశ్యంబు
రాజున కన్న ధ ♦ ర్మమునఁ జేసి
మంత్రిపదంబు బ్రా ♦ హ్మణభాజనంబని
తరతరంబులనుండి ♦ బిరుదములుగ

గీ॥ మంత్రులని సచివులని యు ♦ మాత్యులనియుఁ
బ్రెగడలనియు నియోగులు ♦ పిలువఁబడుట
బ్రాహ్మణశ్రేష్ఠులని పేరు ♦ వడుటెఱుఁగఁడు ॥రమ్య॥

సీ॥ బ్రాహ్మణుల్ శర్మలు ♦ రాజులువర్మలు
నితఁడు నియోగుల ♦ కేదినుడువు
రాజు పేరున మేము ♦ రాజులమైనను
భట్టు పేరున నీరు ♦ భట్టులగుట
యేమి యపూర్వమా ♦ నీక రాజశబ్దంబు
శ్రేష్ఠవాచకమని ♦ చెప్పుకున్న
మునిరాజు కవిరాజు ♦ మొదలగువాని కే
మని యన్వయము చెప్పు ♦ ననువుపడునొ

గీ॥ పలుకవలవదె యనిన నీ ♦ ప్రశ్నములకు
నుత్తరంబేమి లేక లో ♦ నుమ్మలించి
విశ్వపతి సిగ్గుగదురంగ ♦ వెడలిపోయె రమ్య॥ 34

సీ॥ నిన్నాదరించి నిం ♦ దించి నీచేత దు
ర్మతి విశ్వపతి రాజ ♦ మందిరమునఁ
బరిభూతుఁడై పోయి ♦ గురుఁడు మాతులుఁడైన
రామయోగి పదప్ర ♦ ణాముఁడగుచు
మామ! నీతో నొక్క ♦ మనవిచేసెద మన
రాజుసన్నిధి నంది ♦ రాజు లక్ష్మీ
నారాయణుఁడు నిన్ను ♦ నన్ననఁగా నేల
సకలవైదికుల ని ♦ ష్కారణముగ

గీ॥ నిందగావించెఁ గావున ♦ నేఁడుమొదలు
వాఁడు మన పాఠశాలకు ♦ వచ్చెనేని
వలదు పొమ్మని నీ వన ♦ వలయు ననియె ॥రమ్య॥ 35

సీ॥ పాఠశాలకు నెడఁ ♦ బాపు మాతని నింక
వేయేల యని తన్ను ♦ వేడుకొన్న
నది యేలవచ్చె నిా ♦ కనుచు మేనల్లుని
నడుగఁ డడుగఁజెప్పఁ ♦ డయ్యెనేని
నవనీశ్వరుని నెన ♦ నడిగి తెలిసికొనం
డది యేమి పాపమో ♦ యరయఁజేమి
సహపాఠులగుట నే ♦ చర్చగల్గినదో వీ
రిద్దఱికనుచు నూ ♦ హింపఁడెదను

గీ॥ దున్న యీనినదన్నంత ♦ దూడ నందె
కొట్టమున యందుఁగట్టు ♦ మన్నట్టు రామ
యోగి యల్లుఁడు చెప్పిన ♦ ట్లొప్పుకొనిరొ ॥రమ్య॥ 36

సీ॥ మా తలయందె బ్ర ♦ హ్మత్వంబు నిల్చెనం
చారుల గరిష్ఠత ♦ కోర్వలేరు
గ్రామపాచకులును ♦ మేమె యెక్కుడటంచు
దుర్వాదములు సేయఁ ♦ దొడఁగుచుండు
రగ్రపూజాపేక్ష ♦ నధములున్ బిరుదముల్
పలుకుచుందురు సభా ♦ పతులమనుచు
శాస్త్రులమని నిర ♦ క్షరకుక్షులును డాంబి
కమునకై సాలువు ♦ లప్పుకొంద్రు

గీ॥ వైదికుల్ వీరిలో విశ్వ ♦ పతి ప్రధానుఁడని
నృపాలుఁడు నీవు న ♦ న్యోన్యవచన
రచనులై యుంత వీడ్కొంటి ♦ రాజవరుని ॥రమ్య॥ 37

సీ॥ రాజరత్నము సౌధ ♦ రాజంబు వెల్వడి
యాత్మమందిరమున ♦ కరుగుదెంచి
జనకుని ఘంటయు ♦ సచివాగ్రణింగాంచి
ప్రణమిల్లి జంగన ♦ రాయనృపతి
సన్నిధియందు వి ♦ శ్వపతికి నీకును
జరిగినయాసవి ♦ స్తారమెల్ల
నెఱిఁగించి రేపు నే ♦ నేగిన గురుఁడు రా
వద్దనుఁ దాఁబర ♦ వశుఁడుగాన

గీ॥ నింకఁ గర్తవ్యమేమని ♦ యీ వెఱంగి
యుండియును తండ్రినడిగి తా ♦ తండునిన్ను
బొమ్మనియెఁ దప్పువారి పైఁ ♦ బోవు ననుచు ॥రమ్య॥38

సీ॥ మఱునాఁడు ప్రాతస్స ♦ మయకృత్యములను ని
ర్వర్తించి మునువోలెఁ ♦ బాఠశాల
కరుగుదెంచిన వచ్చి ♦ గురుఁడు నీపాడఁగాంచి
చాలును బొమ్మ మా ♦ చదువునీకుఁ
దలకెక్కినది యింకఁ ♦ దలఁగు మెచ్చటికైనఁ
బొమ్ము మాబడికి రాఁ ♦ బోకుమనిన
గురుఁ డపాత్రుఁడు శిష్య ♦ కోపంబున కటంచు
నేమియుఁ బలుకక ♦ యింటికేగి

గీ॥ తండ్రికదివిన్నవించి పు ♦ స్తకములెత్తి
చదువులన నీకుకంతయా ♦ సక్తి గలదొ
చదువుకొనుచుంటివింట భో ♦ జనముమఱచి ॥రమ్య॥ 39

సీ॥ ఇందు. రావలదు నీ ♦ వెందులకేనిఁ బొ
 మ్మన్న వారిమొగంబు ♦ దన్నినట్లు
దైవంబు పంపె వి ♦ ద్యావిశారదుని ద
 క్షిణదేశవాసు బ్రా ♦ హ్మణు మనీషు
లబ్ధ మధ్యాప్రియు ♦ లక్ష్మీనృసింహాభి
 ధాను భవత్సన్ని ♦ ధానమునకు
నా దైవమాఁగిన ♦ నాఁగుఁగాఁ గాఁగునే
 గుండ్రాయిదాచిన ♦ గూఁతుపెండ్లి

గీ॥ యహాహ దైవంబుకంటె మే ♦ లైన దొకటి
కలదె పరికింపఁగాఁ ద్రిలో ♦ కములయందుఁ
పౌరుషంబేల నమ్మిన ♦ బంటులకును ॥రమ్య॥ 40

సీ॥ విధిచోదితుండయి ♦ విచ్చేసిన మహాత్ము
 నాదరించి నిజాల ♦ యమున నిల్పి
యాతనిముఖమున ♦ నల్పకాలములో న
 లంకారశాస్త్రము ♦ లహిగ్రహించి
తండ్రియానతి గురు ♦ దక్షిణలర్పించి
 విధ్యుక్తముగ గురున్ ♦ వీడుకొల్పి
లాలిత్యకర శర ♦ త్కాల షోడశకళా
 సంపూర్ణతకుఁ జూచు ♦ చంద్రుఁబోలెఁ

గీ॥ బదియు నాఱవయేటి సం ♦ ప్రాప్తికెదురు
చూచు నవయౌవనప్రియుఁ ♦ డౌచుజనుల
కనులపండువుసేయుచుఁ ♦ గ్రాలినావు ॥రమ్య॥ 41

సీ॥ నీబుద్ధికుశలత ♦ నీసదాచారంబు
నీదుపాండిత్యంబు ♦ నీనెఱియును
విని నందిగామ ని ♦ వేశుండు సుంకర
బంగారయామాత్య ♦ పుంగవుండు
దక్షుఁ డీశ్వరునకు ♦ దాక్షాయణింబలె
నఖిలలోక వ్యవ ♦ హారకార్య
దక్షుండు వీరమ్మ ♦ దనకూతు విద్వద
ధీశ్వరుండైన నీ ♦ కీఁదలంచి

గీ॥ ప్రాజ్ఞముఖమున రాయబా ♦ రములునడువఁ
బనిచి మీతండ్రి నతఁడిష్ట ♦ పఱచె నిట్టి
చతురమతి యల్లుఁడన్నను ♦ జాలుననుచు ॥రమ్య॥ 43

సీ॥ తల్లిదండ్రులు సమ్మ ♦ తమ్మున నినుగాంచి
ముద్దునకై పెండ్లి ♦ ముచ్చటింప
మాఱువల్కక యొక ♦ మతినున్న నీతోడఁ
గాదని మన మనం ♦ గాదుతండ్రి
మన వియ్యమునకెంతొ ♦ మతినున్న యాతని
యాసఁ జెఱుప ధర్మ ♦ మగునెమనకు
ననిన మీచిత్త మె ♦ ట్లట్లకానిండని
పితృవాక్య పాలనా ♦ ప్రీతుఁడవగుట

గీ॥ వియ్యకొంటివి గాకేమి ♦ దయ్యమెఱుఁగు
నాగతానాగతంబుల ♦ నవనిలోనఁ
బుత్రధర్మంబనఁగ నదె ♦ పో తలంప ॥రమ్య॥ 44

సీ॥ అచిరకాలములోన ♦ నసుంకరాన్వయ
తిలకుండు ధీరుఁడా ♦ త్మీయపురికి
హితులచేఁ దన పురో ♦ హితులచే మిము బంధు
మిత్ర భృత్య చమూ స ♦ మేతముగను
వెడలించి కొనిపోయి ♦ విడియించి కీర్తి సం
పాది బంగారయ ♦ మంత్రిమౌళి
పరిభవంబుగ నాత్మ ♦ భవనాంతరంబునఁ
బౌరులు వచ్చిన ♦ బంధుజనులు

గీ॥ వినుతిమొనరింపఁ దనకూతు ♦ వీరమాఖ్య
బాలికామణి నీకిచ్చి ♦ పరిణయంబొ
నర్చి మదినున్న తనకోర్కె ♦ దీర్చికొనియె ॥రమ్య॥ 45

సీ॥ సకల విద్వద్రాజ సభలలోఁ దనమాట
చనువాఁడు బంగార ♦ సచివుఁడెలమి
వైవాహిక మహోత్స ♦ వం బైదువాసరం
బులునిష్టమృష్టాన్న ♦ ములఁజెలంగ
నడిపి యాపరిణయా ♦ నంతరమున నీకు
వియ్యంబులకు బంధు ♦ వితతికెల్ల
నాత్మజ వీరమ ♦ నప్పగింతలుసేసి
యంపకాల్సలిపి మి ♦ మ్మర్హభంగి

గీ॥ బనుపఁగా వచ్చి రేపల్లె ♦ పట్టణమున
నింద్రుఁడో యితఁడనఁగ నూ ♦ రేగి కీర్తి
వెలయ సతితోడుత గృహప ♦ వేశమైతి ॥రమ్య॥ 46

సీ॥ మరలునిద్రిలకున్నై ♦ తరలుట మొదలగు
వానిచే నీకెంత ♦ వాంఛయున్న
నల వివాహంబు వి ♦ ద్యా వినాశన హేతు
వనియున్న యార్యోక్తి ♦ వ్యర్థపఱుప
రాదని యేమొ తీ ♦ రని పాటియై గురు
ముఖమునఁ జదువుటఁ ♦ బొసఁగదయ్యొ
నెడనెడఁ దండ్రితో ♦ నింటఁ జదువుకొంట
యొకకొన్ని వేళల ♦ నూరకుంట

గీ॥ గాఁగ నిటు వత్సరద్వయ ♦ కాలమరుగ
నింక విద్యావిషయమై యు ♦ పేక్ష చనద
టంచు నెటకేనిఁ దండ్రి ని ♦ న్ననుపఁదలఁచె॥రమ్య॥46

సీ॥ గుంటూర మన కను ♦ గుంజెలి గలఁడు న్యా
పతి శేషగిరిరాయఁ ♦ డతనియొద్ద
కితనిఁ బంచితిమేని ♦ హితవగు రీతిని
జదివించు ననుచు నీ ♦ జనకుఁడెంచి
పంచినఁ బోయి న్యా ♦ పతి వంశజనకుఁ
గాన్పించిన నిన్నాద ♦ రించికుశల
మడిగి రాకకు హేతు ♦ వడిగినఁ జెప్పిరే
పల్లె సమాచార ♦ మెల్లఁదెల్పి

గీ॥ శాఖవారల యొద్ద న ♦ న్జదువునట్లు
సేయుఁడనిమీకు మాతండ్రి ♦ చెప్పుమనియె
ననిన నగి నీకతం డిట్టు ♦ లని వచించె॥రమ్య॥ 47

ఉభయశాఖీయుల ♦ నొక్కటిగాఁ జూచు
సమబుద్ధి పండిత ♦ సత్తముండు
తర్క మీమాంస శా ♦ స్త్రజ్ఞుండు వ్యాకర
ణంబాతనికి గృహ ♦ నామ మింక
నది చెప్ప నేమిటి ♦ కనఘుండు నాకాప్తుఁ
డర్కనశాస్త్రి నా ♦ నలఘుయశుఁడు
రావణప్రముఖాసు ♦ ర గణంబులో గుణ
యుతుఁడు విభీషణుం డున్నయట్లు

గీ॥ లున్నవాఁ డీపురంబున ♦ నురుగుణుండు
నీపతని యొద్ద శాస్త్రముల్ ♦ నేర్చికొమ్మ
టంచు నిను శేషగిరిరాయఁ ♦ డనువయించె ॥రమ్య॥ 48

సీ॥ అంత నాకాప్తకా ♦ ర్యము దీర్పఁ గలిగె నం
చని యుక్తమగు సమ ♦ యంబుగాంచి
యా శేషగిరిరాయఁ ♦ డర్కనశాస్త్రికి
నిను జూపి యితఁడు ♦ నా ♦ కనఘ మిత్ర
పుత్రుండు తండ్రి పం ♦ పునను దర్కంబు వ్యా
కరణంబు రెండు నీ ♦ కడన చదువ
వచ్చినవాఁ డాస ♦ పడి కావ్య నాటకా
లంకార సాహిత్య ♦ లంకృతుండు

గీ॥ వీనిఁ గైకొని వడి జది ♦ వించి కీర్తి
వడయు మీతఁడు చదువున ♦ వడిగలండ
టంచు నిన్నాతఁ డాతని ♦ కప్పగించె ॥రమ్య॥ 49

సీ॥ అక్కనశాస్త్రి ని ♦ స్నటులఁ గైకొని మది
సంతసంబంది ని.♦ రంతరంబు
శ్రద్ధతోడుతఁ దర్క ♦ శబ్ద శాస్త్రంబులు
కంటను వత్తిడి ♦ కఱపుచుండఁ
గాశత్వంబునఁ ♦ గఱచుచు నింకను
నవియెట్టు లివియెట్టు ♦ లనఘ యనుచుఁ
గలశాబ్ధి మందరా ♦ చలరాజ మనుగతి
గురువడు మతి నీవు ♦ తఱచుచున్న

గీ॥ వేళ మును పొడసూపిన ♦ విషమనంగ
వచ్చెఁగద వదనానల ♦ జ్వాలలడర
విశ్వపతి యాగ్రహోగ్రహా ♦ వేశుఁడగుచు ॥రమ్య॥ 50

సీ॥ అటు విశ్వపతి వచ్చి ♦ యహిభంగి రోఁజుచు
నక్కనశాస్త్రికి ♦ మొక్కియతని
నోలంబునకుఁ జేరి ♦ నేల వీడుఁడు వీని
మీయొద్ద నునుచుట ♦ మేలుగాదు
వీఁడు కృతఘ్నుండు ♦ విద్వేషి వైదిక
బృందంబు నెడఁ దగ ♦ డిందు నిలువ
నీతండు చనువంగ ♦ నింద రావలయునే
మతిమంతు లందు బండి ♦ తులు లేరె

గీ॥ పాలుద్రావి విషము గ్రక్కు ♦ పాము వీఁడు
దోసమును గప్పి భార్గవు ♦ తోడఁ జదువు
సూతజుని గతి నితడిందుఁ ♦ జొచ్చె ననియె ॥రమ్య॥ 51

సీ॥ వెండియు నినుఁగూర్చి ♦ విశ్వపత్యసురుఁ డ
క్కనశాస్త్రికోడని ♦ ట్టని వచించు
బ్రాహ్మణులని చెప్ప ♦ రాని నియోగులు
మన వైదికులకు స ♦ మానులంట
వారు మనము పర ♦ స్పర గురుత్వాభివం
దన విధానములకు ♦ దగుదుమంట
గ్రామయాజనమున ♦ బ్రతికెడువారలు
బ్రాహ్మణాధములనఁ ♦ బడుదురంట

గీ॥ యిట్టి ప్రల్లదముల కన ♦ హ్యాంచి కాదె
వీని మామేనమామ పో ♦ ఃడిచె ననిన
విని యతం డిట్లు ప్రతివక్త ♦ విశ్వపతికి ॥రమ్య॥ 52

సీ॥ అల నియోగులు బ్రాహ్మ ♦ ణాన్వయు లటుగాక
యన్నింట మనకంటె ♦ నధికు లరయ
గులమును మతము నొ ♦ క్కటియైన వార ల
న్యోన్య గురు ప్రణా ♦ మార్హు లెందు
వీరికి మనకును ♦ వృత్తి భేదంబు మే
మెక్కువ యనెడు నీ ♦ నిక్కులింక
మానుము నీ మేన ♦ మామనే నీపల్కు
లాలించి యీ చెతఁ ♦ రాస్యు విడువ

గీ॥ ననుచుఁ బదరిన విశ్వప ♦ త్యసురుఁ డదరి
నచ్చి యీతనికడ కేల ♦ వచ్చితినని
చెంపలేసికొనుచుఁ బోయెఁ ♦ జెప్పకుండ ॥రమ్య॥ 53

సీ॥ అబ్ధి దప్పిచ్చెదు వేరె నా ♦ పాలవెల్లిలో
నాడెంబులోసిన హాలా ♦ హాలసుసంగ
గురుహృదయాబ్ధి సి ♦ తరుచుకాలంబునం
బ్రత్యక్షమైన వి ♦ శ్వపతిపొంగు
కాదగ్రింబు దాల్చి నే ర సడంచి సాగితుం
డక్కునశాస్త్రి వి ♦ ద్యామృతంబు
దయచేసె నీకలు ♦ తర్కంబు వ్యాకర
ణంబును రెండు సాంతము ♦ గంజదివి

గీ॥ గురునకు సమానుం డనిపించు ♦ కొంటివంత
కంటె నధికుండ వనిపించు ♦ కొంటివింత
వాసి గంటివి వత్సర ♦ ద్వయములోన ॥రమ్య॥ 54

సీ॥ ఆరీతి శాస్త్రద్వ ♦ యంబు నాసాంత మ
క్కునశాస్త్రి యొద్దనీ ♦ వభ్యసించి
యుండంగ నాధాన ♦ మొనరించు సంకల్ప
మున నిన్ను నిజగృహం ♦ బునకుం దండ్రి
రమ్మని వర్తమా ♦ నమ్ముం జేసిన గురు
పీడ్కొని యచ్చోటు ♦ వెడలి యింటి
కరుదెంచి తలిదండ్రు ♦ లానందమునం దేలు
చుండ పెండ్లిక్కొడి సుఖం ♦ బాలసియుండ

గీ॥ నంత మీతండ్రి ఘంటయు ♦ శాంతికార్య
కారణంబుగం దా నంది ♦ గామకేగి
కోడలిం దగువిధమునం ♦ దోడితెచ్చె ॥రమ్య॥ 55

సీ॥ కోడలు వచ్చిన • కోడనే చెప్పనో
రాడ దేమనఁగల • వాఁడ నింక
మూలదైవమ్మును • కూల దాంపత్యంబు
నోర్చునే యొకరిఁ బో • కార్చుఁగాని
దక్షావమానమై • దాక్షాయణి నిజేశు
నీశ్వరు నెడబాసి • యేఁగినట్లు
రోగావమానమై • యేగె వీరమ దన
ప్రాణేశ్వరుని నిన్నుఁ • బాసిదివికి

గీ॥ కటకటా యేమిసేయుదుంగఁ • గలదు విధికిఁ
దానొకటి మదిఁ దలఁచిన • దైవమొకటి
దలఁచె ననుమాట యుండె సా • ర్థకము నొందె॥ రమ్య॥

సీ॥ ఆకస్మికంబుగ • నట్లు కోడలి పోక
కెంతయు మీతండ్రి • చింతనొంది
యాధానమున కింక • నటఁ గోదమను మ నే
ననుకొన్న దేమి నా • కైనదేమి
ప్రతికూల విధి కెంత • బదులున్నదే బల
వంతమే విధికంటెఁ • బౌరుషంబు
కనితీరవలెఁ గాక • కాదని తప్పింప
నగునె యీశునకుఁగ • ర్మానుభవము

గీ॥ అనుచుఁ దనయంతలో చింత • నడఁచుకొనియె
దరుణుఁడయ్యును నీమది • ధైర్యమూని
యచలుఁడైతివి కానున్న • దయ్యెననుచు ॥రమ్య॥ 57

సీ॥ అంత ఘంటయ మంత్రి ♦ యాప్రేత కగ్నిసం
సంస్కారంబు సలిపి సం ♦ చయన ముఖ్య
ప్రేతకృత్యము లాచ ♦ రించుచు నుండంగఁ
బదియవనాఁటి లా ♦ భంబు నొందు
నంతకు మెదలక ♦ యామీఁదఁ బదునొకం
డవనాఁడు సూర్యోద ♦ యంబునందు
ఘంటయయింటికిఁ ♦ గదలువారికి బహి
ష్కారంబటం చొక ♦ సమ్మె పెట్టె

గీ॥ ప్రేతమెతుకులపై నాసఁ ♦ బెట్టుకొన్న
కాకిపదువుల నాఁగెడు ♦ గద్దవ్రాలె
విశ్వపతి యాఁగెఁ గులబంధు ♦ వితతినెల్ల ॥రమ్య॥ 58

సీ॥ పదునొకండవనాఁటి ♦ యుదయంబునం బురో
హితుఁడు రాకుండుట ♦ కేమిహేతు
వని ఘంటయామాత్యుఁ ♦ డరిగి రామడుగు క
నకయ దీక్షితుని వి ♦ నయముతోడ
నడిగిన నాతఁ డి ♦ ట్లనె విశ్వపతి మాకుఁ
గట్టిడె మీయింటఁ ♦ గాలు పెట్టు
వారికి వెలియని ♦ నే రానికారణం
బది యింక నేమున్న ♦ యది మన కన

గీ॥ విశ్వపతి కడకప్పుడ ♦ వేగఁబోయి
వేడ నీవెంతవేడిన ♦ వినను బొమ్ము
రమ్ము నీకొడుకుంగూడి ♦ క్రమ్మఱనని ॥రమ్య॥ 59

సీ॥ అంతట మీతండ్రి ♦ యతివేగమున వచ్చి
యేమిచెప్పుదు మన ♦ కింతచేడుగు
జరిగినప్పుడె పగ ♦ సాధింపఁగా నెంచె
నని నీకు విశ్వప ♦ త్యసురవాక్య
మెఱిఁగింపఁగా నీవు ♦ వృషభరాజము మేనఁ
బుండైనపుడె కాకి ♦ పొడుచుఁ గాదె
కర్మలుముంచెడు ♦ దుర్మతి యతఁడు నే
వేడఁబోవుదు నె యా ♦ విశ్వపతిని

గీ॥ బోయి వేడిన నింతతోఁ ♦ బోవునొక్క
దుష్టులకు లొంగితిమయేనిఁ ♦ ద్రొక్కఁజూతు
రేల యిఁకఁ గర్మ నేన చే ♦ యింతు నంటి ॥రమ్య॥ 60

సీ॥ ప్రొద్దుమీఱఁగ వేగఁ ♦ బోయి స్నానముఁజేసి
వచ్చిన తండ్రిచే ♦ వైరివర్గ
మోరలఁ గనుచుండ ♦ ధీరత్వమూని సు
స్థిరుఁడవై యాలోన సిద్ధపఱచి
తెచ్చిన పైతృమే ♦ ధికము చేతంగొని
శబ్దశాస్త్రార్థ వి ♦ జ్ఞాని వగుట
సక్రమంబుగఁ గర్మ ♦ జరిపించితివి మఱి
విబుధులు ముక్కుపై ♦ వ్రేలిడంగ

గీ॥ సారిది నాఁటి యేకోద్దిష్ట ♦ షోడశములు
నడిపితివి హోమవిధి దూర ♦ న్న ప్రియులకు
గుండె బ్రద్దలుగా నగ్ని ♦ కుండములను ॥రమ్య॥ 61

సీ॥ మాసికంబునకు ని ♦ మంత్రితులైన బ్రా
హ్మణులు నియోగు ల త్యంతధర్మ
పరులు కోటమరాజు ♦ పట్టాభిరామయ
యును దిట్టకవి రామ ♦ యోగిశాస్త్రి
యును వచ్చుచున్నెడఁ ♦ గని విశ్వపతి దూత
లెదురేగి ఘంటయు ♦ యింటఁగుడువ
నేగువారికిని బ ♦ హిష్కార మని విశ్వ
పతి పల్కె నది వినఁ ♦ బడదెయనిన

గీ॥ విశ్వపతి నామధారియా ♦ వీఁడెకాదు
దేశగురువులు పీఠికా ♦ ధిపులెకాదు
విశ్వపతికైన మేమింక ♦ వెఱువమనిరి ॥రమ్య॥ 62

సీ॥ అవ్విధినాడి ప ♦ ట్టాభిరామయ రామ
యోగిశాస్త్రియును ని ♦ యోగితిలకు
లతి ధైర్యసాహసు ♦ లనవచ్చి యలరామ
యుగము పోలిక నింట ♦ యున్నయంత
ద్వాదశాహంబున ♦ స్వర్గపాథేయ స
పిండీకరణములు ♦ రెండుజరిపి
మాసికం బల్ల ని ♦ మంత్రణపూర్వక
ద్విజకృతంబుగ యథా ♦ విధిగనడిపి

గీ॥ తప్పులెంచంగఁ గొలకులఁ ♦ దారుచున్న
వైరివర్గంబునకుఁ దల ♦ వంపుగాఁగ
నిర్వహించితి సర్వంబు ♦ నియమమొప్ప ॥రమ్య॥ 63

సీ॥ అంతట విశ్వప ♦ త్యసురుండు నిన్నేమి
సేయఁజాలక మదిఁ ♦ జింతనొంది
జరిపిన విధమది ♦ శాస్త్రసమ్మతమైన
నాచారభిన్నమౌ ♦ వ్యాజమునను
కర్తయు భోక్తలుఁ ♦ గర్మకారయితయు
భ్రష్టులెరని వెలి ♦ పత్రికలను
పేరులు లిఖయించి ♦ పీఠాధిపతులకు
నూరూరికిని రయ ♦ మూరనడిపెఁ

గీ॥ పీఠపతులేమి యది చెవిఁ ♦ బెట్టరేరి
మఱి మఱి లిఖించి పంపినం ♦ బలుకరైరి
గ్రామములుగూడ నట్లు ని ♦ రాకరించె ॥రమ్య॥ 64

సీ॥ అప్పుడు గుణవృద్ధు ♦ లైన నియోగులు కొంద
ఱొక్కెడ సభఁ ♦ గూర్చివిశ్వ
పతి దాను దైవ వం ♦ చితులనియును లేక
కర్మాంతరంబునఁ ♦ గట్టుచేసె
నతి సమర్థత వార ♦ లది నిర్వహించిన
వెలిజాబులను నిట్లు ♦ వెడలఁ జేసెఁ
గర్మ ముంచుట నీతి ♦ గాదన దాశాఖ
యసురకృత్యములన్న ♦ నవియె కావె

గీ॥ యెవరి యెడనైన వైదిక ♦ లిట్టివార
వారి మన యిండ్లకిఁకఁ బిల్వ ♦ వలదటంచు
జేసికొనిరఁట నియమ వి ♦ శేషమొకటి ॥రమ్య॥ 65

సీ॥ పిట్టలేదొకపూట ♦ పిడికెడన్నంబేనిఁ
గట్టడలకు మొన ♦ గాఁడితండు
పూపాన్నములకెంతో ♦ మొగమువాచితిమి మం
గలికైనఁ జేతిలోఁ ♦ గానిలేదు
ఒక్కరుగాదు ని ♦ యోగులందఱుఁ గూడఁ
గూడి పద్ధతిఁ బెట్టు ♦ కొన్నవారు
ఘంటయు యింటికిఁ ♦ గాలువెట్టిన బహి
ష్కారంబుమీఁకని ♦ కట్టుఁజేసి

గీ॥ వీఁడు మనకూటిలో దుమ్ము ♦ వేసినాఁడు
చావఁ డీవిశ్వపతి యని ♦ శాఖవారు
గూడి తమలోన గుజ గుజ ♦ లాడుదురఁట ॥రమ్య॥66

సీ॥ ఈరీతి నిరుతెగ ♦ వా రున్నయెడ నీవు
గుంటూరునకుఁ జని ♦ గురునిఁగాంచి
వినతుండవైన నీ ♦ విధురత్వమును మున్నె
వినియున్న వాఁడౌట ♦ వేగనతఁడు
గురుదయాళుండు నిన్ ♦ గుఱిచ్చి కౌఁగిటఁ జేర్చి
విద్ధసేఁత కేమి గా ♦ వింపఁగలము
శీఘ్రంబ పరిణయ ♦ సిద్ధి నీకగునని
యాశీర్వదించి ని ♦ న్నాదరించి

గీ॥ విశ్వపతి యాసురంబీవు ♦ వినిచినవిని
యసురుఁ డతడంచు నన్ను ని ♦ జాలయమున
నుండుమన శాస్త్రిచర్చతో ♦ నుంటివచట ॥రమ్య॥ 67

సీ॥ ఆగర్తపురిని నీ ♦ వక్కనశాస్త్రితో
శాస్త్రపరిచయ చర్చ ♦ సలుపుచున్న
నక్కశాస్త్రికి ♦ నాంత్ష్యయంచు లిఖించి
యతనికి నచటి ధ ♦ రామరులకు
జాబులు పంపె వి ♦ శ్వపతి దానిగురుండు
సరకు గొనండు శి ♦ ష్యప్రవరము
సంశయించుచు నోలిఁ ♦ జనుచుండుటకుఁ
జింత నొంది నీకిట్లు న ♦ మోక్త ననియెఁ

గీ॥ జదివితివి శాస్త్రముల్ గాక ♦ స్వప్రయోజ
కుఁడవు గావున వేదంబు ♦ కొఱత దీర్చ
కొమ్మిదియె గురుదక్షిణ ♦ పొమ్మనె నిను ॥రమ్య॥ 68

సీ॥ గురువరుఁ పిడ్కొని ♦ గుంటూరు వెడలి రే
పల్లెఁ బ్రవేశించి ♦ పరమనిష్ఠ
హారదత్త భాష్యాదు ♦ లాధారముగఁ గొని
స్మార్తాచరణ విధి ♦ సరణిఁ దెలిసి
వారాశి సలిలంబు ♦ ధారాధరము వోలె
వేదరాసిని వాక్య ♦ వితతిఁ గడఁక
నీయంత గ్రహియించి ♦ నేర్పుమైఁ బాణిని
ముఖ్యకృతి సహాయ ♦ మున స్వరంబు

గీ॥ భేదమై బుద్ధికిఁ గాను ♦ పించు పట్ల
సంస్కరించితి వౌర సు ♦ స్వరము వైచి
యభినవబ్రహ్మ వననేమి ♦ యతిశయోక్తి ॥రమ్య॥ 69

సీ॥ గురుని ముఖంబునఁ ♦ గానవలయును విద్య
యనియున్న యార్యోక్తి ♦ నవనినిలుప
నిజశాఖయందు వి ♦ నీతుండు సమబుద్ధి
యక్కానశాస్త్రియే ♦ యనుచుఁ దెలుప
లోకగురుండును ♦ శ్లోకుండు కృష్ణుండు
సాందీపునొద్ద దాఁ ♦ జదివినట్లు
చదివితి వక్కాన ♦ శాస్త్రి గురునిఁ జేసి
వేదమూర్తికి నీకు ♦ విద్యగఱప

గీ॥ గురుఁడు గావలయునె కుల ♦ గురుఁడ వగుచు
హరిహరాంశను భూమిపై ♦ నవతరించి
యాసనము మాన్ప వచ్చిన ♦ యనఘునకును ॥రమ్య॥

సీ॥ శారీర మధుర ర ♦ సంభాన నేతెంచు
రసికాళికిఁ బికస్వ ♦ రమ్మనఁగ
బుసగొట్టుచుం బైకి ♦ వెసవచ్చు విమతాహి
సమితికి షడ్జమ ♦ స్వరమ్మనంగ
దానుదాత్తానుదా ♦ త్త స్వరిత స్వర
యోగంబు దనర మ ♦ హోన్నతముగ
లలిత పద క్రమా ♦ కలన జటా ఘనా
కీర్ణ వేదాభియో ♦ గనిచెలంగి

గీ॥ నీదు ముఖగహ్వరంబున ♦ నృత్యమాడ
నేకముఖమున బ్రహ్మ భూ ♦ లోకమునకు
దిగివెనని నిన్ను నూహించెం ♦ దిరఁట జనులు ॥రమ్య

సీ॥ తత్కాలమందు బం ♦ దరులోన వడ్లమా
న్నాటి వెంకపశర్మ ♦ నాఁగనొక్క
త్యాగి యార్వేల ని ♦ యోగి మహాభోగి
యాగంబు వైదిక ♦ యాజనమున
సలిపి తా నవభృథ ♦ స్నాతుఁడై విప్ర సం
తర్పణ కధిక య ♦ త్నంబొనర్చి
పాయసాపూపాది ♦ భక్ష్య సహితమైన
పాకంబు పల్వుర ♦ కేకముగను

తే॥ వైశ్వదేవపరుల కొక ♦ వంట వేఱు
గాఁగ జేయించి భోజన ♦ కాలమయిన
స్నానముం జేసి రండని ♦ జన్నిగట్ల ॥రమ్య॥ 72

సీ॥ సంభావనలకుఁగాఁ ♦ జనుదెంచి విశ్వప
త్యసుర ముఖ్యులు కొంద ♦ అందునిలిచి
నిన్నన్నమాటయే ♦ నిలుపఁగా మదినెంచి
మీరు నియోగులు ♦ మేము వైది
కుల మాట మీవంట ♦ గుడువము మాకు నా
మద్రవ్య పాక సా ♦ మగ్రిలిడిన
వంటఁ జేసికొని సా ♦ పడెదము గాకున్నఁ
బోయెదమని యొక్క ♦ పూన్కినున్న

తే॥ సోమయాజియు నిదియేమి ♦ చోద్య మాహి
తాగ్ను లటుసేయుఁడన విన ♦ రైరి కడమ
వైదికులు నేను గాదన్న ♦ వారుగారు ॥రమ్య॥ 73

సీ॥ అంత వెంకప సోము ♦ యాజి వారలు గోరి
నట్టిడి భోజనా ♦ నంతరమునఁ
దాంబూల దక్షిణల్ ♦ తగినట్టు లందఱ
కును నిచ్చి వారివి ♦ డ్కొలిపివచ్చి
భుజియించి యారాత్రి ♦ వ్రోయి స్వాధ్యాయాగ్ని కా
రియు నిజాపుండు నా ♦ కృతివెంటి
వేంకటరామయా ♦ భిఖ్యునితోఁ జెప్ప
వైదికుల్ జేసిన ♦ వంచన విని

గీ॥ తిన్న వందిరితోరణాల్ ♦ దెగ్గించుడిరి
యాజనము నూనుట ప్రతిక్రి ♦ యాచరణము
కావున నవశ్య మటుసేత ♦ కార్యమనియె ॥రమ్య ॥74

సీ॥ అట కృతివెంటి వెం ♦ కటరామయామాత్యుఁ
డా సోమయాజితో ♦ నటువచించి
వెంటనే యొకలేఖ ♦ విలిఖించి పంపె సీ
కది చూచి నీవుప్రి ♦ యత్నమునను
బందరు వ్రోయిక ♦ న్పడ నాతఁ డానంద
భరితుఁడై యిట వేద ♦ పాఠశాల
స్థాపించి నీ వుపా ♦ ధ్యాయుండవై నియో
గులఁ జదివింపంగ ♦ వలయు ననిన

గీ॥ వెదకఁ బోయిన తీగయే ♦ పదముదాఁకి
నట్టి విధమయి యొకొంటి ♦ వర్షాభంగి
నియమములు బాలురకుఁ గొన్ని ♦ నిర్ణయించి ॥రమ్య॥

సీ॥ నెలకొల్పితివి నియో ♦ గుల పాఠశాల నా
బందరులో వేద ♦ పాఠశాల
యద్దానికీవె య ♦ ధ్యక్షత వహియించి
సురజాలమును దేవ ♦ గురుఁడువోలె
శిక్షించుచు నియోగి ♦ శిష్యవర్గంబు శ్రౌ
త స్మార్త మంత్రతం ♦ త్రప్రయోగ
ధర్మంబులును వాని ♦ మర్మంబులు నెఱుంగ
బోధించుచుంటివి వ ♦ ప్పుడు కనంగ

గీ॥ నాగమ వనాంత రేఛ్ఛావి ♦ హార వైరి
మదగజములకు సింగపుఁ ♦ గొదమమాడ్కి
దోఁచితివి స్వైర గర్జల ♦ ఱోఁడఁగెరలి ॥రమ్య॥ 76

సీ॥ అవ్విధంబున సుస్వ ♦ రాన్వితంబులు వేద
పాఠముల్ కఱపు నీ ♦ ప్రౌఢిమగని
వైదికులును జను ♦ వంగ రా నూర్వైరె
నూఱు మోముల ♦ స్తుతి నుడువుచున్న
సమ్మతాశనేఛ్ఛా స ♦ మైక్య దేవాసుర
మండల క్షీరాబ్ధి ♦ మథనమనఁగ
శతముఖుఁడయ్యో మ ♦ త్పతి యంచు భారతి
నలిరేఁగి సలుపుతాం ♦ డవమనంగ

గీ॥ జూచువారల బుద్ధికిఁ ♦ దోఁచుచుండె
నఁటు నియోగులు వైదికు ♦ లచటనిన్ను
బలసిచదువంగ నటు గానఁ ♦ బడకయున్న ॥రమ్య॥77

సీ॥ అతుల నీ మెప్పు యు • న్నంత దో నేపూడి
వేంకటరాయుఁడన్ • విమలయశుఁడు
తనకూతు గుణరత్న • ఖనియగు కోటమాం
బికనిచ్చి నీకతి • విభవమొసఁగఁ
బరిణయం బొనరించె • బంధుమూజన మది
పొరయుట నగ్రతాం • బూలచర్వ
ణలిపిరి వైదికుల్ • సదసునఁ దమమాట
చెల్లమి నల్లరి • చేసిరేచి

గీ॥ దానివిని వెల్లటూరను • దాడికొండ
సుబ్బరాయ పంచాస్యంబు • బొబ్బరించె
వైదిక గజంబు లెడఁదెల్లి • వణఁకెఁ బెండ్లి ॥రమ్య॥ 78

సీ॥ వైవాహికంబయి • వచ్చి వధూసహి
తముగ గృహప్రవే • శమయి యంత
బృందావనపురంబు • నందు నెప్పటియట్ల
శిష్యులతోఁ బ్రవే • శించివారిఁ
జదివించుచుంటి గీ • ష్పతిపూలె నాపాఠ
శాల సుధర్మనాఁ • గ్రాలుచుండె
నత్తరి గడలూరి కల • కృత్తి వెంటి వేం
కటరామయ ప్రభుత్వ • కార్యవశత

గీ॥ నేగుచున్నంత నతనితో • నేగితీవు
బంటుమూఁకల నెలను • వెంటఁగొనుచు
దిగ్విజయ వాంఛతో నర • దేవునట్లు ॥రమ్య॥ 79

సీ॥ కడలూరి కేగి వేం ♦ కటరామ యార్యుని
గొన్ని దినములం ♦ దున వశించి
కడలూరు నందుండి ♦ కాంచీ పురమునకు
శిష్యులతోడ భా ♦ సిలుచువచ్చి
యట రామచంద్ర ద ♦ యానంద యతితోడ
వేదాంత విద్యా వి ♦ నోదగోష్ఠి
నిలసిల్లి బండిత ♦ వృషభుండ ననినన్ను
విని మధ్వ విద్వాంస ♦ వృషభగణము

గీ॥ జంకె వేయుచు విజయ ని ♦ శ్శంక వృత్తి
నీకు బరతెంచి యొక్కటం ♦ జాకిశృంగ
భంగమొ కాదొ యెసగటు పరా ♦ భవమునొందె ॥రమ్య॥ ౪(

సీ॥ విజయధ్వజం బందు ♦ వెలయించి వేంకట
రామయ శర్మ దా ♦ బ్రభుని సెలవు
గాని యున్న నాతని ♦ గూడి చిదంబరం
బాదిగాగను సేతు ♦ వంతముగను
సేవించి తఖిల ద ♦ క్షిణ దేశ యాత్రలు
నందందు జయంబు ♦ లందుకొనుచు
నంతట గడలూరి ♦ కరుదెంచి సుఖమున్న
నాయులఘుండు రో ♦ గార్తుడగుచు

తే॥ నందనులను గామేశ్వ రా ♦ నందరాయ
శర్మలను నిర్వురను సేవ ♦ శంబు జేసి
చనిమె స్వర్గమునంద నా ♦ వధులకననగ ॥రమ్య॥

సీ॥ ఆకస్మికంబుగ ♦ నట్లు వేంకటరామ
యార్యుని పోకకు ♦ నడలుచున్న
తత్సతీ సుతుల సం ♦ తాపంబు వాయంగ
విమల వాక్యామృత ♦ వృష్టిగురిసి
యపరక్రియ్యాదిత ♦ దాత్మజ కృతముగా
నడిపించి వారి బృం ♦ దావనపురిఁ
జేరిచి మునుపోలె ♦ శిష్యవర్గము నీవు
చదివించుచున్నంత ♦ సమయ మెటిఁగి

తే॥ వత్సర విమూక లాభంబు ♦ వడయు పొందె
కృతి వెంటి వారికిఁ బురో ♦ హితులమనుచు
వైదికు ల్లిను వేడంగ ♦ వచ్చిరంట ॥రమ్య॥ 82

సీ॥ వైదికుల్ వచ్చి పూ ♦ ర్వము పోలె యాజక
త్వంబు మాకీయంగ ♦ వలయుననిన
గుడువఁ గూడదు నియో ♦ గుల యింట మీకు నా
మ్రదవ్యముల నీయ ♦ మాకుఁ గాదు
కావున మనకెట్టిఁ ♦ గలియదు పొందు పొం
దనుచు వెంకప సోమ ♦ యాజి సోమ
యాగమందలి వారి ♦ యాగమంతయు జ్ఞప్తి
చేసి నీ వాడఁగా ♦ సిగ్గుపడుచు

గీ॥ నాఁటి కేగియు నేడూరి ♦ నాఁడు వచ్చి
పల్లెటము లొనరిచి రాజ ♦ భటులచేత
నీడ్వఁబడి యాకొలఁత దీటి ♦ యేగిరంట ॥రమ్య॥ 83

సీ॥ పదపడి నీవు రే ♦ పల్లెలో నొక పాఠ
శాల ప్రతిష్ఠించి ♦ జనకునందు
గురునిగా నియమించి ♦ యిరుచోట్లు లరయుచు
శిష్యులఁ శిష్టులఁ ♦ జేర్చుదలంచి
స్నానాదికము లుద ♦ యానకే నెఱవేర్చు
లాదిగాఁగ నిబంధ ♦ నాష్టకంబు
సేయఁగాఁ బల్వురు ♦ శిష్యు లిండ్లకు నిచ్చఁ
జని రట్టి నియమముల్ ♦ జరుప లేక

గీ॥ యగ్రజులకు స్వధర్మంబు ♦ లైన వైన
సుఖము నలవాటు పడియున్న ♦ సోమరులకుఁ
గష్టములుగానె నీ చేయు ♦ కట్టుబాట్లు ॥రమ్య॥ 84

సీ॥ తాలు గాలికిఁ బోవ ♦ ధాన్యంబు నిల్చిన
చందాన నిల్చిన ♦ ఛాత్రగణము
మీ పెట్టు నియతుల ♦ కోపుదు మని వచ్చి
కూడిన నవ శిష్య ♦ కోటిగూడి
యెప్పటి సంఖ్యయై ♦ యొప్పి నిబంధన
ల్దప్పక విద్యలఁ ♦ దనరుచుండెఁ
గౌరవతో నేరిచి ♦ షోడశ కర్మాధి
కారులై మును యాజ ♦ కత్వమున

గీ॥ నొప్పువారలు భవదాజ్ఞ ♦ నొంది కొంద
ఱేగి గ్రామాంతరముల ని ♦ యోగి పాఠ
శాల లుంచిరి బంధుయా ♦ జకులునగుచు ॥రమ్య॥ 85

సీ॥ మఱియు విద్యలలోన ♦ గలువక్తలై యున్న శి
ష్యులఁ బాఠశాలకు ♦ నొజ్జలుగను
నియమించి స్వేచ్ఛగా ♦ నీవుపన్యాసముల్
సలుప నుభయ పాఠ ♦ శాలలందుఁ
గన్నడ రెండందుఁ ♦ గానించు సభలలో
స్మార్తుల పుండ్రీధ ♦ ర్మాంబునబుక
నిల్వ బొట్టులు పెడ ♦ ని నియోగులుం గూడ
వైదికు లెటుల ♦ వైరులగను

గీ॥ దుష్ట వాదంబులకుఁ జొచ్చి ♦ దూఱిరంట
కాని మతముల పై నభి ♦ మానముంచి
ధర్మ మెంత పాపిష్ఠిరో ♦ తమకుఁ జూడ ॥రమ్య॥ ౮౬

సీ॥ రాక పోకల రెండు ♦ గ్రామంబులందుండు
పాఠశాలలను గా ♦ పాడుకొనుచు
ధరణీశ్వరుల నీవు ♦ దర్శించి రా భవ
జనకుండు ఘంటయు ♦ సన్యసించి
యత్యాశ్రమమున బ్ర ♦ హ్మానంద పద పూర్వ
క సరస్వతి యనంగ ♦ నెసఁగి పరమ
పద మొందె నంత రే ♦ పల్లె పురీ సౌద
పాఠశాలా భార ♦ వహుండ వైతి

గీ॥ నూజవీటి నృపాలాది ♦ రాజవరుల
వార్షికంబులు మఱి యన్య ♦ వార్షికములు
వచ్చుచుండె శిష్య గ్రాస ♦ వాసములకు ॥రమ్య॥ 87

సీ॥ విమతులు జంధ్యాల ♦ విశ్వపత్యాదులు
శిష్యుల బుద్ధులు ♦ చెలువుచున్న
శిష్య సందేహ వి ♦ చ్ఛేదంబు విశ్వప
త్యసుర విజయ మను ♦ నది రచించి
నీ విశిష్టసిద్ధికై ♦ నిష్ఠ యొప్పార మే
ధా దక్షిణామూర్తిఁ ♦ దప మొనర్చి
యానంద వర్షంబు నందు ♦ న గ్న్యాధాన
మొనరించి దీక్షితుఁ ♦ డనఁగ నెసఁగి

గీ॥ శిష్ట పశ్వధ్వర వివేక ♦ మిష్టకృతిగ
వ్రాసి తద్యాగమును విశ్వ ♦ పతి కలంగ
నాచరించుదు వఁట ♦ ప్రతి హాయనంబు ॥రమ్య॥ 88

సీ॥ పత్రికలను విశ్వ ♦ పతి పీఠ పతులకు
రండు రండోయని ♦ వ్రాసి వ్రాసి
పంపంగఁ బంపంగఁ ♦ బంచ వింశతి హాయ
నములకు రక్తాక్షి ♦ నామ వత్స
రమున శరద్వాన ♦ రముల శాత్రవులపై
దాడి వెడలు నేల ♦ జేఁడనంగఁ
చతురంగబల సమ ♦ న్వితుఁడయి యేతెంచి
పుష్పగిరి యతిప్ర ♦ భుండు కడఁక

గీ॥ విడిసె రేపల్లె నగరంబు ♦ విడిదలగను
నందుఁ బండితు లటువది ♦ మందిగలరు
విశ్వపతియును మంత్రియై ♦ వెలసె నపుడు ॥రమ్య॥ 89

సీ॥ స్వామినీతోడ్కనె వచ్చె ♦ ఝంఝూనిలంబది
ప్రళయ భైరవ ♦ ముఖార్భటియనంగ
నీలమేఘంబు లా ♦ నింగిపై గాలికిఁ
గొట్టుక పోయెడు ♦ కొండలనఁగఁ
బృథుధ్వజస్ఫారలా ♦ యింద్రచాప విముక్త
రస లోహమయపు నా ♦ రసము లనఁగ
ధన జీవములకు ని ♦ ర్దయుఁడయి బాధించు
యతిరాజు లఘుఁ గాల ♦ యముఁ డనంగ

గీ॥ దోఁచె నప్పన బంవరు ♦ నూఁచె నేఁచె
లోకమెల్లను నల్లక ♦ ల్లోల మయ్యె
నయ్యెరో యేమనంగల ♦ దా యవస్థ ॥రమ్య॥ 90

సీ॥ అంతం దెలిపి గాంచి ♦ యతిపరుం డానరించె
సభ యొందు నీతోడఁ ♦ జర్చ సేయఁ
బండిత మత్త వే ♦ దండంబు లేతెంచి
నిండెఁ దత్సభలోన ♦ నిన్ను గెలువ
నొక్క దీక్షితుఁ డెట్లు ♦ లోపి యుందఁటితోడ
వాదింతు నని చూడ ♦ వచ్చి రౌరులు
విశ్వపత్యసురుండు విమతుండు నీరాక
వేచి కూర్చుండెఁ గో ♦ విదుల నడుమ

గీ॥ నా సభామండలమున క ♦ గ్రాసనాధి
పతులు జంగనరాయ భూ ♦ పాల మౌళి
తాటి రామయమంత్రి స ♦ త్తము లిరువురు ॥రమ్య॥ 91

సీ॥ స్వామిదూతలు భవ ♦ త్సదనంబునకు వచ్చి
యతిముఖ్యు లిమ్ము ర ♦ మ్మని రనంగ
గిరిగుహా నిద్రింప గాముల ♦ గీటిన
కరుల పైఁ బోవుసిం ♦ గం బనండ
నతి ధీరతం బోయి ♦ యతిపతి మఠాన
నతిఁ జేసి తెదుట గ్రం ♦ థంబు వెట్టి
యది యాయతీంద్రున ♦ కవమానముగఁ దోఁచె
నభిమానిగ నెఱింగి ♦ తతని నీవు

గీ॥ శ్రుతులు స్మృతులు పురాణముల్ ♦ సొరిది మేల్ప్ర
మాణములు వాదములు వ్రాఁత ♦ మయములను ని
బంధనలఁ జేసితకుల వా ♦ గ్బంధనంబు ॥రమ్య॥ 92

సీ॥ వాగ్రూపములు హేతు ♦ వాదముల్ సభలోన
గుజ గుజ లలరుల్ ♦ గూడవనుచు
నిరువాఁగు వాదముల్ ♦ గురులు విమర్శించి
శ్రీముఖంబునఁ దీర్పు ♦ జెప్ప వలయు
నని పల్కి యిది వ్రాలు ♦ నని యధికారుల
యెదుట యతీశ్వరుం ♦ డియ్యకొనినఁ
బండితులం దల ♦ పడి కర్మలం గూర్చి
నీ చేసినవి యెల్ల ♦ నేరములను

గీ॥ వారి వాదములకుఁ బ్రతి ♦ వాదము లను
శాస్త్రవిహిత ప్రమాణముల్ ♦ సంఘటించి
వ్రాసితఁట వేయిచేతుల ♦ వ్రాఁతనంగ ॥రమ్య॥ 93

సీ॥ విలిఖించితివి శాస్త్ర ♦ విహితోత్తరంబులు
పండిత ప్రవరుల ♦ గుండె లవియ
నదికారణంబుగ ♦ యతిపతి చెప్పఁడు
నవరించి కిరిటి ♦ విజయమనుచు
నందఱు వినఁ జెప్పు ♦ ముందు గోరినయట్లు
తీర్పు శ్రీముఖమునఁ ♦ దెలుపుమనని
యాకొనియొర్క పరి ♦ కీవె యోడుగావని
యిట్లు బెటింగిన ♦ నియ్యకొనునె

గీ॥ సర్వజన సముద్రై నిత్య ♦ సత్యవచనుఁ
డైన సన్న్యాసి ధర్మ ♦ మిట్లైన నింక
నితరు లభిమానముం జూపు ♦ టేమి వింత ॥రమ్య॥ 94

సీ॥ వజ్రతుల్యములు నీ ♦ వాదంబులఁటచే
నొంట భేదింప రా ♦ వంటఁ జేసి
తెలివుగానక యేది ♦ తెలుపకుండిన నీవు
మఱి మఱి యతివరుఁ ♦ దఱిమియుడుగ
నీవె గెల్చితి వింత ♦ నిజము పొమ్మని మాట
గాఁ జెప్ప దది పత్రి ♦ కా ముఖమున
నది యేమియని యతి ♦ నధికారు లడిగిన
వారలతో దీర్పు ♦ వ్రాయుదునని

గీ॥ కాలమంతయు మాటలఁ ♦ గడపి తుదకు
వ్రాయకదిపోకగాఁ బోయె ♦ స్వామి తన్ను
రోయఁగా విశ్వపతి చిన్న ♦ పోయి పోయె ॥రమ్య॥ 95

సీ॥ అంతట దీక్షితుం ♦ డింత యొప్పున బలి
యొక్కండ పెక్కండ్రు ♦ నుక్కడంచె
దీక్షిత నామ మెం ♦ దిన సార్ధకం బిట్టు
లుండవలయుఁ గాక ♦ యూరకేల
శాస్త్రి వాదంబుల ♦ సాష్టాంగ మిడుచున్న
దీక్షితునకు మన ♦ ధిషణుఁడైన
దీక్షితుండన దేవ ♦ దేవుండు గాఁడొకో
తగఁ సీతనికి దీక్షి ♦ త పరిశంస

గీ॥ యనుచు నీ విజయమునకు నా ♦ త్మ లలరి
నిర్జరు ల్మింటిపై నుండి ♦ సన్నుఁ గూర్చి
వినుతి యొనరించి రట పుష్ప ♦ వృష్టి గురిసి ॥రమ్య॥96

సీ॥ కులసతీ తిలకంబు ♦ కోటమాంబికయందు
సంతాన ఫలముల ♦ జాడఁ దనరఁ
గంటివి రామ ల ♦ క్ష్మణుల చందంబున
నన్యోన్య మైత్రితో ♦ నలరు సుతుల
ననఘుల యజ్ఞ నా ♦ రాయణ సూర్య నా
రాయణాభిఖ్యులఁ ♦ గ్రమముతోడ
నందనులకు నుప ♦ నయనాది కార్యముల్
నెఱవేర్చుకొంటివి ♦ తఱి యెఱింగి

గీ॥ యంతటంతటఁ గలుగు న ♦ వాంతరముల
కొఱకనేక కృతుల్ వ్రాసి ♦ తఱిమితంత
వెలి కఱచి రరులింకఁ ♦ గొలత యేమి ॥రమ్య॥ 97

సీ॥ అద్వైతమును నను • రాద్వైతి మనియు ద్వై
వాద్వైత మని ద్వైత • యముగఁ జేసి
యసుర మార్గము దోష • మని నిరూపించి దై
వ పథంబుఁ జూపితి • స్వజనమునకు
నాసుఖాన్నంబుగా • దని దైవతాన్నంబు
పితృ దేవతల కిఁత • భిక్షయిడితి
మాతృదేవతకుఁ గు • మారధర్మంబనఁ
గైవల్యమునకు మా • ర్గంబుఁజూపి

గీ॥ చిన్నమాంబ కడుపు మోసి • కన్నఋణము
దీర్చుకొంటి వందితి గురు • దీక్షితాఖ్య
మఱియు నీపుట్టువున కైన • కొఱఁత గలదె ॥రమ్య॥

సీ॥ బ్రహ్మచర్యంబు గా • ర్హస్థ్యంబు నడిపి వా
నప్రస్థమును దీర్చి • సుప్రసిద్ధ
వాసరంబందు స • న్యాసంబు గైకొంటి
రహిఁ జిదానంద స • రస్వతి యన
శ్రీ శ్రీముఖాబ్ది కా • ర్తిక శుద్ధ నవమిని
సిద్ధి గాంచితి • కీర్తి శేషుఁడగుచు
నాఁట నుండియును నీ • నాఁటి కారాధనల్
వఱలు చున్నవి • నీకు వార్షికముగ

గీ॥ నఘ నిబర్హణ మని భవ • దనఘ చరిత
సీస పద్యంబులందు వ్రా • సిశతకంబు
నీ దయఁగ బూర్తి చేసితి • నేర్చినట్లు ॥రమ్య॥ 99

సీ॥ పరఁగుచున్నది ప్రజో ♦ త్పత్తి వత్సరము నేఁ
బ్రభవించినది ప్రజో ♦ త్పత్తి యగుట
నలువది యేండ్ల ప్రా ♦ యమున వ్రాయంగంటి
శతక రూపమున నీస[illegible]చ్చరిత్ర
నను వ్రాయమని ప్రేర ♦ ణముఁ జే[illegible]యా
జీవితమెల్ల నీ ♦ సేవ తోడ
గడపెదనని పూని ♦ యిడుమల కోర్చి ని
యోగి పద్ధతిఁ బోల్చు ♦ చున్నదివ్య

గీ॥ తేజుఁడైన కోటీశ్వర ♦ దీక్షితాఖ్య
కృతున కేలుగఁ గృతి సమ ర్పి ♦ ంచి నాఁడ
నందుకొను మిదె నా ♦ యభివందనములు
రమ్యగుణధుర్య లక్ష్మీ నా ♦ రాయణార్య॥ 100

సంపూర్ణము.

Printed at SRI ATRI-VANI PRESS,

BAPATLA.